## మా జోలికి వస్తే రాజకీయ సమాధి తప్పదు

- మేమే దప్పులు కొడతాం.. దండోరా మోగిస్తాం
- కోమటిరెడ్డి బ్రదర్స్‌కు మందల సామేలు హెచ్చరిక



# రజని వాయిస్
తెలుగు దినపత్రిక
మా అక్షరం.. జనహితం...
RAJANI VOICE TELUGU DAILY
www.rajanivoice.com www.epaper.rajanivoice.com

## 20 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు

- విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్లుగా ఏర్పాట్లు
- క్షేత్రస్థాయి పర్యటనలతో సమీక్షిస్తున్నాం
- భద్రాద్రి జిల్లా పర్యటనలో డిప్యూటి సిఎం



ప్రచురణ : తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ | సంపాదకులు : ఎడిటర్ పి.బడేసాబ్ | సంపుటి : 04 సంచిక : 305 | శనివారం - 25 జూలై-2026 | పేజీలు : 4 | వెల : 5/-


## డ్రగ్స్‌పై ఉక్కుపాదం



- ఉన్నతాధికారులకు సిఎం రేవంత్ అదేశాలు

హైదరాబాద్,జులై 24 : డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి ఆయా సంస్థల యాజమాన్యాలను బాధ్యులను చేయాలని స్పష్టం చేశారు. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు సంబంధించి ఏ ఘటనకైనా యాజమాన్యాన్నే బాధ్యులను చేయాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో క్యాంపస్ బయట జరిగే యాక్టివిటీని గుర్తించి సమాచారాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఃవిద్యాసంస్థలకు అధికారంతో పాటు బాధ్యతను అప్పగించాలని తెలంగాణ సీఎం పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకునేలా చూడాలని అన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు విద్యాసంస్థల ఆవరణలో టోల్ ఫ్రీ నెంబర్, ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. గుర్తించడం, మాన్పించడం, శిక్షించడం.. ఈ మూడు దశలను

మిగతా 3లో..

# సింగరేణి విస్తరణకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం

- రేర్ ఎర్త్ మినరల్స్ మైనింగ్‌లోకి సింగరేణి విస్తరణ
- సింగరేణి భవిష్యత్తుకు అండగా ప్రజా ప్రభుత్వం
- బొగ్గే కాకుండా.. కొత్త రంగాల్లోకి సింగరేణి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




హైదరాబాద్, జూలై 22 : సింగరేణిని కాపాడుకోవడానికి, బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ స్థాయికి విస్తరించడానికి ప్రజా ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతుగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి అభివృద్ధి కోసం ప్రభుత్వం తలుపులు 24 గంటలూ తెరిచే ఉంటుందని భరోసా కల్పించారు. రాబోయే 15 - 20 ఏళ్లలో ఇంధన రంగం స్వరూప స్వభావాలు పూర్తిగా మారబోతున్నాయని ఆయన అన్నారు. సోలార్, పంప్డ్ స్టోరేజ్, విండ్, హైడ్రోజన్, రేర్ ఎర్త్ మినరల్స్, బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలు పెరిగితే, క్రమంగా థర్మల్ విద్యుత్ మరియు బొగ్గు వినియోగం తగ్గే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కేవలం బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయాల వైపు చూడాలని చెప్పారు. కొత్తగూడెంలోని సింగరేణికి కార్యాలయంలో సింగరేణి, జెన్ కో ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. తెలంగాణకు సింగరేణి ఆత్మ వంటిది. 130 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం మద్దతుగా ఉంటుందని ఆయన అన్నారు. గతంలో ఉత్పత్తి రంగంలో సింగరేణిది ఏకఛత్రాధిపత్యం ఉండేదన్నారు. ఏ ధర నిర్ణయిస్తే, ఆ ధరకే వినియోగదారులు బొగ్గును కొనుగోలు చేసేవారని ఆ న్నారు. నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని చెప్పారు. ప్రైవేటీకరణ విపరీతంగా పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల బహిరంగ వేలం విధానాన్ని తీసుకురావడంతో

మిగతా 3లో..

## జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం



- ఓఆర్ఆర్ లోపల ప్రభుత్వ భూముల గుర్తింపు
- పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖల భూముల సేకరణ
- క్యూర్ పరిధిలో ఇళ్ల నిర్మాణంపై సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,జూలై24 : నగరంలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇళ్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని.. ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలని

మిగతా 3లో..

## అధిక లాభాల పేరుతో కుచ్చుటోపీ

- జిబిఇఎక్స్ టెక్నోకార్ట్ సీఈఓపై కేసు నమోదు




హైదరాబాద్,జూలై24 : అధిక లాభాల ఆశ చూపించి మోసం చేసిన ఘటన హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. జిబిఇఎక్స్ టెక్నోకార్ట్ సీఈఓపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మాదా పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్టుబడి పేరుతో మోసం జరిగిన ఘటనపై కేసు నమోదైంది. జూబ్లీహిల్స్‌కు చెందిన శ్రీకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఈఓ చిక్కాల రాజా రామ్ మోహన్ రావుపై పోలీ సులు కేసు నమోదు చేశారు. తన కంపెనీలో పెట్టుబడి పెడితే నెలకు 3 శాతం లాభాలు వస్తాయని, మూడు నెలల్లో అసలు మొత్తాన్ని తిరిగి చెల్లిస్తానని నమ్మించి పెట్టుబడి పెట్టేలా ప్రేరేపించినట్లు బాధితుడు ఆరోపించారు. జాఅఃు, క్రిప్టో ట్రేడింగ్ ద్వారా భారీ లాభా లు వస్తాయని చెప్పి తనను ఆకర్షించాడని ఫిర్యాదులో పేర్కొన్నా రు. నిందితుడి మాటలు నమ్మిన శ్రీకర్ బ్యాంకులో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రూ.8 లక్షలు పెట్టుబడిగా ఇచ్చినట్లు తెలిపారు. మొదట 45 రోజుల పాటు రోజుకు రూ.2,280 చెల్లించిన నింది తుడు.. అనంతరం చెల్లింపులు నిలిపివేశా డని ఫిర్యాదులో పేర్కొన్నారు. డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే మరింత సమయం కావా లని చెప్పడంతో పాటు, ఇతరులను కూడా పెట్టుబడులు పెట్టేలా ఒత్తిడి చేసినట్లు ఆరోపి ంచారు. గతంలోనూ ఇదే తరహా మోసాలకు పాల్పడినట్లు, ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో రాజాపై కేసులు ఉన్నట్లు పోలీసులు తెలి పారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా దర్యా ప్తు కొనసాగిస్తున్నట్లు మాదాపూర్ పోలీసులు వెల్లడించారు.

## ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫార్మ్‌లు అందించాలి

- నెల రోజుల్లోగా యూనిపామ్‌ల పంపి పూర్తి చేయాలి
- ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ చర్యలకు దిగాలి
- జిల్లా కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్, జూలై 22 : ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్ళు, రెసిడెన్షియల్ పాఠశాలలోని ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫార్మ్ ల చొప్పున నెలరోజు ల్లోగా యూనిఫారం లను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను అధికారులను ఆదేశించారు. స్కూల్ యూనిఫామ్ ల తయారీ, పంపిణీ, ఎల్-నినో నేపథ్యంలో చేపట్టిన ప్రత్యామ్నాయ ప్రణాళికపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. యూనిఫామ్ లను కుట్టించడా నికి 26 వేలమంది స్వయం సహా యక బృందాల మహిళలను గుర్తించామని అధికా రులు తెలిపారు. స్కూల్ యూనిఫామ్ ల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని, విద్యార్థులకు అందిన

మిగతా 3లో..


## తెలంగాణ అభివృద్ధికి ప్రవాసులు సహకరించాలి

### కాలిఫోర్నియా పర్యటనలో మంత్రి సీతక్క పిలుపు



హైదరాబాద్,జూలై24 : పల్లెలు దేశానికి పట్టుకొమ్మలన్న బాపూజీ స్పూర్తితో ప్రవాసులు తెలంగాణ గ్రామీణాభివృద్ధికి సహకరించాలని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కోరారు. కాలిఫోర్నియా పర్యటనలో భాగంగా ఫ్రీమాంట్‌లో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొని ప్రసంగించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. సీఎం కృషికి చేయూతగా ప్రవాసులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు, ఉపకారవేతనాలు, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల కల్పనకు చొరవ చూపాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మహిళల భద్రతకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఢిల్లీలో సీజేపీ విద్యార్థులకు మద్దతుగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రయత్నానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి, ఓవర్సీస్ కాంగ్రెస్ ప్రతినిధులు సందీప్ వంగల, నెమలి మాధవ, శ్రీనివాస్ రామసహాయం, గూడూరు రవీందర్ రెడ్డి, గీతా చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ లీక్ కేసులపై కఠిన నిర్ణయం




- దోషులకు పదేళ్ల జైలు..పదికోట్ల జరిమానా
- చట్టంలో మార్పులకు కేంద్ర కేబినేట్ నిర్ణయం
- అధికారికంగా వెల్లడించని ప్రభుత్వం

మిగతా 3లో..

## కాళేశ్వరం బ్యారేజీల భవిష్యత్ నిర్వహణపై కేంద్రానికి లేఖ

- జల్ శక్తి మంత్రిత్వ శాఖ, ఎన్‌డీఎస్‌ఏ నుంచి మార్గదర్శకాలు కోరాలి
- ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకే ఫ్రీ-ఫ్లో మోడ్‌లో బ్యారేజీలు
- పూర్తి సాంకేతిక నివేదికల ఆధారంగానే తుది నిర్ణయం
- అధికారులతో సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, జూలై 24 : కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల భవిష్యత్ నిర్వహణపై కేంద్ర ప్రభుత్వానికి వెంటనే సమగ్ర నివేదిక పంపాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ సూచించిన విధంగానే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మూడు బ్యారేజీలను నీటి నిల్వ లేకుండా విధానంలో నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్ పాటు

## గ్లోబరీనా సంస్థ నిర్వాకంతో 28మంది బలి

- వారందరికి కెటిఆర్ 2 కోట్ల చొప్పన చెల్లించాలి
- బర్త్‌డే రోజయినా అబద్దాలు మాట్లడకుండా ఉండలేదు
- మీడియా సమావేశంలో మండిపడ్డ పిసిసి చీఫ్



హైదరాబాద్,జూలై24 : బీఆర్ఎస్ హయాంలో గ్లోబరీనా సంస్థ విద్యార్థుల చావుకు కారణమైందని టీపీసీసీ అధ్య క్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపిం చారు. 28 మంది విద్యార్థుల ప్రాణాలు పోయేందుకు ఆ సంస్థ కారణం కాదా? అని ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కనీసం బర్త్‌డే రోజైనా కెటిఆర్ అబద్దాలు మాట్లాడకుండా ఉంటే మంచిదన్నారు. గ్లోబరీనా సంస్థ రిపోర్టును బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టలేద న్నారు. దీని వెనుక కేటీఆర్ హస్తం ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయి. నీట్ పేపర్ లీకైన నెలన్నరకు ఆయన నిద్రలేచారని మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు నాడైనా

మిగతా 3లో..

## దిగివచ్చిన బంగారం వెండి ధరలు

న్యూఢిల్లీ,జూలై24 : దేశీయంగా బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.2 వేలు తగ్గుముఖం పట్టి రూ.1.47 లక్షలకు చేరింది. వెండి సైతం కిలోకు రూ.5 వేలు తగ్గి రూ.2.24 లక్షలకు చేరింది. గరిష్ఠాల వద్ద ట్రేడర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో రెండు లోహాల ధరలు తగ్గుముఖం పట్టాయని అనలిస్టులు పేర్కొంటున్నారు. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి 10 గ్రాముల పసిడి ధర రూ.1.48 లక్షల వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సు 4063 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. వెండి ఔన్సు 58.59 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దేశీయంగా బంగారం కొనుగోళ్లు నెమ్మదించడంతో వీటి ధరలు ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి. అంతర్జాతీయ పరిణామాలను గమనించినప్పుడు.. ఇరాన్‌పై అమెరికా దాడులు చేస్తుండడంతో క్రూడాయిల్ ధరలు భారీగా పెరిగాయి. ఆయిల్ ధరల్లో స్థిరత్వం వచ్చి, అమెరికా ట్రెజరీ ఈల్డ్స్ రాబడులు కాస్త తగ్గుముఖం పడితే బంగారం మళ్లీ 4100, వెండి 60 డాలర్లు దాటొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# కిసాన్ ఫ్యాషన్ మాల్ ఘన ప్రారంభం..

- ఈసీఐఎల్‌లో సందడి చేసిన 'ఓజీ' ఫేమ్ కథానాయిక ప్రియాంక మోహన్
- అభిమానులతో కిక్కిరిసిన ఈసీఐఎల్ చౌరస్తా





హైదరాబాద్ ఈసీఐఎల్, రజనీ వాయిస్ జూలై 24: హైదరాబాద్‌లోని ఈసీఐఎల్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన కిసాన్ ఫ్యాషన్ మాల్‌ను ప్రముఖ సినీ నటి, 'ఓజీ' ఫేమ్ కథానాయిక ప్రియాంక మోహన్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో అభిమానులు, స్థానికులు తరలివచ్చి సందడి చేయడంతో ఈసీఐఎల్ ప్రాంతం సందడిగా మారింది.మాల్ ప్రారంభోత్సవం అనంతరం ప్రియాంక మోహన్ మాల్‌ను సందర్శించి, చిన్నారుల నుంచి పెద్దల వరకు అందుబాటులో ఉన్న వివిధ రకాల వస్త్రాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, కిసాన్ ఫ్యాషన్ మాల్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. కుటుంబ సభ్యులందరికీ అవసరమైన అన్ని రకాల దుస్తులు ఒకే చోట లభించడం వినియోగదారులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.తనకు చీరలంటే ప్రత్యేకమైన అభిమానం ఉందని చెప్పిన ప్రియాంక మోహన్, మహిళల కోసం పట్టు చీరలు, కుర్తీలు, యువత కోసం ట్రెండీ దుస్తులు, చిన్నారుల కోసం ఆకర్షణీయమైన డ్రెస్సులు, వరుల కోసం సూట్లు, వివాహ వేడుకలకు ప్రత్యేక కలెక్షన్లు అందుబాటులో ఉండటం విశేషమని తెలిపారు. ప్రతి కుటుంబం ఒకసారి కిసాన్ ఫ్యాషన్ మాల్‌ను సందర్శించి షాపింగ్ చేయాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా కిసాన్ మాల్ చైర్మన్ దన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఆధునిక డిజైన్లతో కూడిన నాణ్యమైన వస్త్రాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. కస్టమర్ల సంతృప్తే తమ లక్ష్యమని పేర్కొంటూ, ప్రతి నెల నిర్వహించే లక్కీ డ్రా ద్వారా ఒక అదృష్ట విజేతకు స్కూటీని బహుమతిగా అందిస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఇది కిసాన్ ఫ్యాషన్ మాల్‌కు చెందిన మూడవ శాఖ అని తెలిపారు.కార్యక్రమంలో మాల్ ప్రతినిధులు, సిబ్బంది, అభిమానులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. అభిమానులతో ప్రియాంక మోహన్ ఫొటోలు దిగుతూ సందడి చేయడంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## చేనేత సహకార సంఘ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం



యాదాద్రి భువనగిరి జిల్లా రజనీ వాయిస్ జూలై 24
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం ఆధ్వర్యంలో మోత్కూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ ఎం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేనేత సహకార సంఘ పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని అధ్యక్షులు వంగరి రాములు ని మరియు పాలక వర్గ సభ్యులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం, కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం , డైరెక్టర్లు గుర్రం మల్లే , వట్నాల వెంకటేష్ , రాపోలు శ్వేత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ



మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్, రజనీ వాయిస్ జూలై 24: జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత కోసం ఈనెల 26న నిర్వహించనున్న ప్రజా సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ బి.ఎన్.ఆర్.కె.ఎస్. ఆధ్వర్యంలో పోస్టర్లు, కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు.కీసర సర్కిల్ పరిధిలోని జవహర్‌నగర్ జీహెచ్ఎంసీ గబ్బిలాల పేటలో నిర్వహించిన కార్యక్రమానికి జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ కో-కన్వీనర్, బి.ఎన్.ఆర్.కె.ఎస్. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూర వెంకటయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాంకీ చెత్త డంపింగ్ యార్డు వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతి ంటోందని, కాలుష్య సమస్య రోజురోజుకూ పెరుగుతోం దని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యవం తమైన సమాజ నిర్మాణం కోసం డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో జూలై 26, ఆదివారం స్వర్ణాంధ్ర డీఎన్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న సదస్సుకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కుడు ఎ. లింగేజి, షంషుద్దీన్, సీపీఐ నాయకుడు కె. కుర్మయ్య, సిహెచ్ ఎల్లయ్య, కె. కుమార్, కె. సూర్యం, శ్యామ్ ధాన్,



బి.ఎన్.ఆర్.కె.ఎస్. నాయకులు సూర శ్రీను, ఆంధ్రా శ్రీను, ఆటో కుమార్, రాకీ, పి. దత్తు, డి. వెంకటేష్, సిహెచ్ కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జవహర్‌నగర్ వికలాం గుల కాలనీలో ఎన్జీవో నాయ కుడు శంకర్ ఆధ్వర్యంలో మరో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, కో-కన్వీనర్ పెర్క సునీత (పీఓడబ్ల్యూ--విముక్తి), రజితతో పాటు పలు వురు ఉద్యమ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని సద స్సును విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పీఎంకేఎస్‌వై 2.0 కింద రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ

### టెక్నికల్ ఆఫీసర్ రాజశేఖర్




రజిని వాయిస్ జూలై24: ఆందోల్ ప్రతినిధి
డీఆర్‌డీఏ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ బర్దీపూర్ కార్యాలయంలో ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పీఎం కే ఎస్ వై 2.0) పథకంలో భాగంగా రైతులకు వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ పి. సాయిబాబా, టెక్నికల్ ఆఫీసర్ కె. రాజశేఖర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ పనుల్లో ఎంతో ఉపయోగపడే పలు రకాల ఆధునిక వ్యవసాయ పరికరాలను అందజేశారు. అనంతరం సర్పంచ్ పి. సాయిబాబా మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సాగు ఖర్చులను తగ్గించుకోవాలని కోరారు. టెక్నికల్ ఆఫీసర్ కె. రాజశేఖర్ రైతులకు ఈ పరికరాల వాడకం మరియు వాటి ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా రజనీ వాయిస్ జూలై 24 యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం ఆధ్వర్యంలో మోత్కూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ ఎం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చేనేత సహకార సంఘ పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని అధ్యక్షులు వంగరి రాములు ని పాలక వర్గ సభ్యులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం, కార్యదర్శి గుర్రంశ్రీనివాస్, కోశాధికారి సాయి ని పురుషోత్తం, డైరెక్టర్లు గుర్రం మల్లేష్ ,వట్నాల వెంకటేష్, రాపోలు శ్వేతవెంకటేష్ పాల్గొన్నారు.

## నేడు బాలాజీ నగర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

- హెచ్ఆర్‌డీఏ 100 అడుగుల రహదారి పనుల నేపథ్యంలో రెండు గంటల పాటు విద్యుత్ నిలిపివేత
- వినియోగదారులు సహకరించాలి: ఏఈ సాంబశివరావు




మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్, రజనీ వాయిస్ జూలై 24 : బాలాజీ నగర్ పరిధిలో హెచ్ఆర్‌డీఏ చేపడుతున్న 100 అడుగుల ప్రధాన రహదారి నిర్మాణ పనుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో తాత్కాలిక అంతరాయం ఏర్పడనున్నట్లు బాలాజీ నగర్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ బాలాజీ నగర్ సబ్‌స్టేషన్ నుంచి వెలువడే 11 కేవీ ఫీడర్ల పరిధిలో నిర్వహించే విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనుల దృష్ట్యా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ అంతరాయం ఆనంద్ నగర్, సాయిబాబా నగర్, శివాజీ నగర్, మహంకాళి, డెంటల్ కాలేజ్, సంతోష్ నగర్, వీఆర్వో ఆఫీస్ రోడ్, మోహన్‌రావు కాలనీ, బాలాజీ నగర్ మెయిన్ రోడ్, సిల్వర్ సీ గల్లి, వెంకటేశ్వర కాలనీ, సాయిబాబా కమాన్ రోడ్, శాంతి నగర్, మార్వాడీ లైన్, చెన్నాపూర్, సీఎస్ఐ చర్చి కాలనీ, భగత్‌సింగ్ నగర్, మార్కెట్ రోడ్, సీపీఐ కాలనీ, కళ్యాణ సులోచన ఎన్‌క్లేవ్, భిక్షపతి తోట, వీకే ఎన్‌క్లేవ్, సిల్వర్స్ ఈగల్ కాలనీ, చంద్రపురి కాలనీ, కెపీఎన్ కాలనీ, బిగ్ మసీదు పరిసరాలు, శ్రీరామ్ నగర్ కాలనీ, బృందావన్ కాలనీ, సిటిజన్ కాలనీ, సుక్కం కుంట, జ్యోతి కాలనీ, బజరంగ్ నగర్, వీరభద్ర కాలనీ, న్యూ వెంకటేశ్వర కాలనీ, శివా నగర్, భక్తాబాయి కాలనీ, గీతాంజలి స్కూల్ ప్రాంతం, ముత్తుస్వామి కాలనీ, జేఎన్‌పీ స్కూల్-02, న్యూ సంతోష్ నగర్, సంతోష్ నగర్ గ్రౌండ్, హనుమాన్ విగ్రహం, కేఎల్‌ఆర్ వాటర్ ప్లాంట్, శివాలయం టెంపుల్ తదితర ప్రాంతాల్లో ఉంటుందని తెలిపారు.పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని, ఈ తాత్కాలిక అసౌకర్యాన్ని ప్రజలు అర్థం చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ సాంబశివరావు విజ్ఞప్తి చేశారు..

## డిఆర్‌డిఏ మెదక్ జిల్లా పీఎంకేఎస్‌వై 2.0కింద రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ




రజిని వాయిస్ జూలై24: ఆందోల్ ప్రతినిధి
డీఆర్‌డీఏ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ ధన్నూర కార్యాలయంలో ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పీఎం కే ఎస్ వై 2.0) పథకంలో భాగంగా రైతులకు వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీనివాస్ రెడ్డి,టెక్నికల్ ఆఫీసర్ కె. రాజశేఖర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ పనుల్లో ఎంతో ఉపయోగపడే పలు రకాల ఆధునిక వ్యవసాయ పరికరాలను అందజేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సాగు ఖర్చులను తగ్గించుకోవాలని కోరారు. టెక్నికల్ ఆఫీసర్ కె. రాజశేఖర్ రైతులకు ఈ పరికరాల వాడకం మరియు వాటి ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

# జవహర్‌నగర్‌లో విద్యాసంస్థల బంద్ ప్రశాంతం



- నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి:
- ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు కర్నే సురేందర్

జవహర్‌నగర్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా: రజనీ వాయిస్ జూలై 24
నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) మాజీ రాష్ట్ర కమిటీ నాయకులు కర్నే సురేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం జవహర్‌నగర్‌లో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది.ఈ సందర్భంగా కర్నే సురేందర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ వంటి ఘటనలు చోటుచేసుకోవడం అత్యంత ఆందోళనకరమని అన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి, కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు జి. రాకేష్, భరత్ రెడ్డి, విష్ణు, ఐ. అఖిల్, డి. సాయి కుమార్, బాలాజీ నగర్ ఎస్ఎఫ్ఐ నాయ కులు ఈశ్వర్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యుల ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా ని వారి సతీమణి పిఏసిఎస్ డైరెక్టర్ కోడిత్యాల పద్మ నరేందర్ గుప్తాని, మాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు . అనంతరం మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో చేనేత సహకార సంఘ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం, మాజీ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం, డైరెక్టర్లు గుర్రం మల్లేష్ , వట్నాల వెంకటేష్ , ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు , రాపోలు శ్వేత వెంకటేష్ , మాజీ ఉపాధ్యక్షులు సాయిని అశోక్ , మాజీ డైరెక్టర్ గుర్రం వాసుదేవ్ , చేనేత నాయకులు ఏలే విశ్వనాథం , గుర్రం నారాయణ , సాయిని వెంకటేష్ , ఏలూరి సిద్దిరాములు , ఏలూరి లక్ష్మయ్య , పొడుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు .

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా చెరువుగట్టులో అన్నదాన సేవ

రజని వాయిస్ : నల్గొండ బ్యూరో ( చెర్వుగట్టు )
మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకుని నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం చెరువుగట్టు దేవాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కోక బి.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులకు అన్నప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా కోక బిక్షం మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న కేటీఆర్ ప్రజల ఆదరణతో మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజ సేవ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోక బి.ఆర్. ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి పవన్‌తో పాటు ఫౌండేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేయడం ద్వారా కేటీఆర్ జన్మదినాన్ని సేవా దృక్పథంతో నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.



## (మొదటిపేజీ తరువాయి)

## జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

రేవంత్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా.. జనావాసాల పరిధిలో ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారన్నారు. క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో ఒక్కో ప్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు ఖర్చవుతుండగా, దీనిలో ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్దిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించనుంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ప్లాట్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను వెంటనే గుర్తించి ఇళ్ల నిర్మాణానికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న ఖాళీ ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను గృహ నిర్మాణం కోసం వినియోగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఖాళీ ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదలకు నగరానికి చేరువలోనే గృహాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజిగిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి విస్తరణకు ప్రభుత్వం నిర్ణయం

అనేక ప్రైవేట్ సంస్థలు రంగంలోకి వచ్చాయని చెప్పారు. దీనితో ప్రభుత్వరంవ సంస్థలు ప్రైవేట్ వారితో పోటీపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రైవేట్ సంస్థలతో నాణ్యత, నిర్వహణా వ్యయాన్ని తగ్గించుకోవడం, ఉత్తమ సేవల్లో పోటీపడి సింగరేణి స్థానాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. సింగరేణి ఉత్పత్తి చేసే బొగ్గు నాణ్యత విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని అన్నారు. తవ్వకాల సమయంలో బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా కఠినంగా పర్యవేక్షించాలని అధికారులకు ఆయన సూచనలు చేశారు. బొగ్గు శుద్ధీకరణకు సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. వేర్వేరు గ్రేడ్ల బొగ్గును సరైన నిష్పత్తిలో ÷-లబెండింగ్ చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ముందుచూపు, సుదీర్ఘ ప్రణాళికలు లేకపోవడం వల్ల సింగరేణి.. వేలంలో పాల్గొని నూతన బొగ్గు బ్లాకులను పొందకలేక పోయిందని అన్నారు. భద్రాద్రి, యాదాద్రి వంటి థర్మల్ పవర్ ఎ÷-లాంట్ల నిర్మాణంలో సరైన ప్రణాళికలు రూపొందించలేదని అన్నారు. వాటికి అవసరమయ్యే బొగ్గు బ్లాకులను కేటాయించుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ఒడిశాలోని నైనీ బ్లాక్, తాడిచర్ల-2 ప్రాజెక్టులపై ఉన్న భూసేకరణ, అటవీ అనుమతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వేగవంతం చేసి పరిష్కరించిందని అన్నారు. సింగరేణి అనేది కేవలం ఒక వ్యాపార సంస్థ మాత్రమే కాదు, వేలాది మంది కార్మిక కుటుంబాల జీవితమని అన్నారు. సంస్థ లాభాల్లో ఉంటేనే కార్మికుల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని అన్నారు. ప్రతి గని, మైన్ స్థాయిలో మేనేజ్‌మెంట్, కార్మిక సంఘాలు ప్రతి కార్మికుడితో ఓపెన్ చర్చలు ప్రారంభించాలని అన్నారు. సంస్థ మనుగడకు తీసుకోవాల్సిన చర్యలపై వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి అందరినీ భాగస్వాములను చేస్తూ ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. రాబోయే 15 - 20 ఏళ్లలో ఇంధన రంగం విపరీతంగా మారబోతోందన్నారు. సోలార్, పంప్డ్ స్టోరేజ్, విండ్, హైడ్రోజన్, రేర్ ఎర్త్ ఆధారిత బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఇవి పెరిగితే థర్మల్ విద్యుత్, బొగ్గు వినియోగం తగ్గే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో సింగరేణి కేవలం బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయాల వైపు చూడాలని అధికారులకు సూచనలు చేశారు. సెమీకండక్టర్స్, చిప్స్, ఈవీ బ్యాటరీల తయారీకి అవసరమైన లిథియం, కోబాల్ట్ వంటి అరుదైన ఖనిజాల మైనింగ్ రంగానికి సింగరేణి విస్తరించాలన్నారు. ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా వంటి దేశాల్లో క్రూషియల్ మినరల్స్ వేలంలో సింగరేణి పాల్గొనాలని చెప్పారు. సింగరేణి వద్ద దశాబ్దాల అనుభవం కలిగిన నిపుణులైన ఇంజనీర్లు, మైనింగ్ కార్మికులు ఉన్నారని అన్నారు. ఈ అపారమైన మానవ వనరులను అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టులకు ఉపయోగించాలన్నారు. ఇకపై బోర్డు సమావేశాలు కేవలం రొటీన్ పరిపాలనా అంశాలకే పరిమితం కాకుండా, సంస్థ విస్తరణ, రాబోయే 10 ఏళ్ల రోడ్‌మాప్‌పై సుదీర్ఘంగా చర్చించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి సూచనలు చేశారు. కార్పొరేట్ సంస్థల మాదిరిగా టైమ్ లైన్ క్యాలెండర్ పెట్టుకుని లక్ష్యాలను పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అధికారులకు దిశా నిర్దేశంచేశారు.

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం

సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం తెలిపారు. డ్రగ్స్ స్వీకరించి పట్టుబడితే డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించాలని అన్నారు. తరచూ పట్టుబడితే కఠినంగా శిక్షించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## గ్లోబరీనా సంస్థ నిర్వాకంతో 28మంది బలి

కేటీఆర్ నిజాలు మాట్లాడాలని సూచించారు. నల్ల చొక్కాలు వేసుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మరన్నారు. కపట ప్రేమలు, నల్లచొక్కా డ్రామాలు నడవవని చెప్పుకొచ్చారు. 'రేవంత్ ఢిల్లీకి వెళ్తే ఏంటి? వెళ్లకపోతే ఏంటి?.. కొడంగల్‌లో నిరసన చేశారు' అని అన్నారు. విద్యార్థుల ఉద్యమంపై కేసీఆర్ ఇప్పటిదాకా ఒక్క స్టేట్‌మెంట్ ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ ఎత్తేసిన ధర్నా చౌక్‌లో కేటీఆర్ ధర్నా చేశారని.. ధర్నా చేసే హక్కు ఆయనకు ఎక్కడిదని ప్రశ్నించారు. కేటీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాక ధర్నా చేస్తే బాగుంటుందని మహేష్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో చనిపోయిన ప్రతి ఒక్కరికీ బీఆర్‌ఎస్ అకౌంట్ నుంచి రూ.2 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 27 మంది విద్యార్థుల మరణానికి కారణం గ్లోబరీనా సంస్థ అని ఆరోపించారు. 2011లో జరిగిన గ్లోబరీనా అంశంలో నివేదిక ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. 'గ్లోబరీనాపై విచారణకు కేటీఆర్ ఫిర్యాదు చేయాలి. మాకు మేముగా విచారణ చేస్తే కక్ష సాధింపు అంటారు' అని తెలిపారు. బీఆర్‌ఎస్ హయాంలో పేపర్ లీక్‌లు అందరికీ తెలుసని అన్నారు. ఇసుక వ్యాపారంతో ఎంతోమంది చావులకు కారణం కేటీఆర్ అని ఆరోపించారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు వేర్వేరు కాదని.. రెండూ ఒకటే అనడానికి బలమైన కారణాలు ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## కాళేశ్వరం భవిష్యత్ నిర్వహణపై కేంద్రానికి లేఖ

పలువురు సీనియర్ ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. భవిష్యత్తులో నీటి నిల్వ, పంపింగ్ కార్యకలాపాలు ప్రారంభించాలా వద్దా అన్న అంశంపై కేవలం రాజకీయ ఒత్తిళ్లు లేదా పైకి కనిపించే పరిస్థితుల ఆధారంగా కాకుండా, అర్హత కలిగిన సాంకేతిక సంస్థల లిఖితపూర్వక సిఫారసుల ఆధారంగానే నిర్ణయం తీసుకుంటామని మంత్రి తేల్చిచెప్పారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖకు పంపే లేఖలో ఎన్‌డీఎస్‌ఏ నివేదికలోని కీలక సిఫారసులు, గత సాంకేతిక పరిశీలనల వివరాలు, కేంద్ర జల సంఘం నివేదికలు, గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ పరీక్షల ఫలితాలు, రాఫ్ట్ ఫౌండేషన్ కింద గుర్తించిన ఖాళీల వివరాలు, ఫోటోలు, ఇతర ఇంజినీరింగ్ ఆధారాలు అన్నింటినీ జతచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బ్యారేజీలను ఎందుకు నీటి నిల్వకు, పంపింగ్‌కు వినియోగించడం లేదన్న విషయాన్ని పూర్తి సాంకేతిక ఆధారాలతో కేంద్రానికి వివరించి, సమర్థ సాంకేతిక సంస్థల నుంచి అధికారిక అభిప్రాయం కోరాలి. ప్రభుత్వ నిర్ణయం మొత్తం అధికారిక రికార్డులో ఉండాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారులకు వెంటనే అందేలా రాష్ట్ర ప్రభుత్వ రెసిడెంట్ కమిషనర్ ద్వారా లేఖను స్వయంగా అందజేయాలని కూడా మంత్రి ఆదేశించారు. సమీక్ష సందర్భంగా అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఇటీవల కేంద్ర జల్ శక్తి మంత్రి చేసిన ప్రకటనలు, మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన లేఖలు సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాలే బ్యారేజీల నిర్వహణపై నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నప్పటికీ, ఎన్‌డీఎస్‌ఏ నివేదికలో స్పష్టంగా సూచించిన 'ఫ్రీ-ఫ్లో విధానంలో కొనసాగించాలి' అనే అంశంపై ప్రత్యేకంగా ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వలేదని వివరించారు. మంత్రి మాట్లాడుతూ, కాళేశ్వరం బ్యారేజీలపై జరుగుతున్న ప్రతి శాస్త్రీయ పరిశీలన, ప్రతి సాంకేతిక పరీక్ష కేంద్ర ప్రభుత్వం, ఎన్‌డీఎస్‌ఏ సూచనల ప్రకారమే నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల భద్రత, నిర్మాణాల స్థిరత్వం, శాస్త్రీయ ప్రమాణాల విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు.

# యువత గొంతు నొక్కొద్దు.. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలి: దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

రజని వాయిస్ : హైదరాబాద్ బ్యూరో
ఢిల్లీలో విద్యార్థులు, యువతపై జరిగిన అణచివేతను ఖండిస్తూ, వారి న్యాయమైన పోరాటానికి మద్దతుగా బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్, ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ఎల్.బి.నగర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్య కర్తలతో కలిసి భారీ ర్యాలీగా ఇందిరా పార్క్‌కు చేరుకుని నిరస నలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యార్థులు, యువ తకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను విస్మరిస్తూ అన్యాయం చేస్తు న్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి, ముఖ్య ంగా విద్యార్థులు, యువతకు తమ అభిప్రాయాలను శాంతియు తంగా వ్యక్తపరిచే రాజ్యాంగబద్ధమైన హక్కు ఉందని పేర్కొన్నా రు. ఆ హక్కును అణచివేసే ప్రయత్నాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు, యువత న్యాయ మైన హక్కుల కోసం చేసే పోరాటానికి బీఆర్‌ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. నిరసన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, బీఆర్‌ఎస్వీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి మహేశ్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యా సంస్థల బందు

### ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర బంద్‌కు మెదక్ జిల్లా లో విద్యార్థి సంఘాల సంఘీభావం

రజిని వాయిస్ జూలై23: ఆందోల్ ప్రతినిధి అశోక్
ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు ఎడవల్లి వెంకటస్వామి ఇచ్చిన పిలుపు మేరకు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ జిల్లాలో టేక్మాల్ మరియు వివిధ మండ లాలలో జూనియర్ కళాశాలలో మరియు ప్రైవేటు విద్యా సంస్థలను మూసి వేయడం జరిగింది. రాష్ట్ర బంద్ విజయవం తమైంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేట్ విద్యా సంస్థలు మరియు ఇతర విద్యాసంస్థల వద్ద విద్యార్థి సంఘాల నాయకులు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించి, విద్యార్థులకు బంద్ ఉద్దేశ్యాన్ని వివరించి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాపన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి సాగర్ యూత్ కాంగ్రెస్ మండల్ ఉపాధ్యక్షుడు శేషు సాయి గౌడ్ ఎన్ ఎస్ యు ఐ,టేక్మాల్ టౌన్ అధ్యక్షుడు అశోక్ శివాజీ రామ్ రెడ్డి ధనంజయ్ వివిధ విద్యార్థి ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐలితో పాటు పలు ప్రజాతంత్ర విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు చేశారు. మహేష్ రెడ్డి ఎన్ఎస్ యు ఐ,రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ మెదక్ జిల్లా పాల్గొని బంద్‌ను విజయవంతం జరిగింది.








## నీట్ అంశంపై ఖమ్మంలో కొవ్వొత్తుల నిరసన



- బాధ్యులపై చర్యలు, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామాకు ప్రజాసంఘాల డిమాండ్



ఖమ్మం,జూలై24(రజని వాయిస్): నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహా రంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకుడు నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ, నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎర్ర శ్రీనివాసరావు, నున్నా నాగేశ్వరరావు, బుగ్గవీటి సరళ, కళ్యాణం వెంకటేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, బొంతు రాంబాబు, బండి రమేష్, వై. విక్రం, బండారు రమేష్, బండి పద్మ, మెరుగు రమణ, పిన్నింటి రమ్య, బేగం అమరావతి, ఎస్.కే. మీరా బషీర్, బండారు యాకయ్య, నాగరాజు, జిల్లా ఉపేందర్, బోడబట్ల సుదర్శన్, పాపిట్ల సత్యనారాయణ, ఎస్.కే. సైదులు, వాజేనేపల్లి శ్రీనివాసరావు, పడిగల నాగేశ్వరరావు, సారంగి పాపారావు, ఎస్.కే. ఇమామ్, రంగు హనుమంతాచారి, మద్ది శీను, బండారు సునీత, వనజ, వి. బాబు తదితరులు పాల్గొన్నారు.



## తల్లాడ పీహెచ్‌సీ సమస్యలపై సీపీఎం సర్వే





తల్లాడ, జూలై 24 ( రజని వాయిస్) సీపీఎం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లాడ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రంలో సర్వే నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ, మండలంలో వైద్యులు, సిబ్బంది కొరతతో పాటు ఇన్సులిన్, మందుల లభ్యతలో సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. తల్లాడకు మరో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న వైద్యుడి పోస్టును భర్తీ చేయాలని కోరారు. సర్వేలో పాల్గొన్నవారు: అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, రాజబోయిన సైదులు, వంగూరు సుందర్‌రావు, కిషోర్, నరసింహారావు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నవారు

## కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు రాజీనామా

న్యూఢిల్లీ,జులై 24 : కేంద్ర సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించారు. ఆహారశుద్ధి పరిశ్రమలు, రైల్వేశాఖ సహాయ మంత్రిగా ఉన్న రవ్‌నీత్ సింగ్.. రాజ్యసభ ఎంపీగా పదవీకాలం జూన్‌లోనే పూర్తి కావడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. వచ్చే ఏడాది పంజాబ్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో (ంబబఽపశి ఇ్గ÷ఇబితినీనిబ) ఆయన పోటీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఆ రాష్ట్రంలో భాజపా బలోపేతానికి రవ్‌నీత్ సింగ్ కృషి చేస్తున్నారు. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ మనవడే రవ్‌నీత్ సింగ్. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని వీడి భాజపాలో చేరిన ఆయన.. లుధియానా నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం రాజస్థాన్ నుంచి రాజ్యసభకు నామినేట్ అయిన బిట్టూ పదవీకాలం పూర్తి కావడంతో తన మంత్రి పదవికి రాజీనామా చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో డ్రై పోర్టుల నిర్మాణం

- పారిశ్రామికాభివృద్ధికి కేంద్రం సుముఖం
- విజయవాడ ఎంపి ప్రశ్నకుమంత్రి లిఖిత సమాధానం



న్యూఢిల్లీ,జులై 24 : తెలుగు రాష్ట్రాల పారిశ్రామికాభివృద్ధి, ఎగుమతి-దిగుమతి రంగాలకు ఊతమిచ్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీ, తెలంగాణలోని చిట్యాల వద్ద కొత్త డ్రై పోర్టుల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో తెలంగాణలోని ఫతేపూర్ డ్రై పోర్టు ప్రాజెక్టుకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు స్పష్టం చేసింది. ఈ వివరాలను విజయవాడ లోక్‌సభ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) అడిగిన ప్రశ్నకు కేంద్ర ఓడరేవులు, నౌకాయానం, జలమార్గాల శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. పారిశ్రామిక ఉత్పత్తుల రవాణా వ్యయాన్ని తగ్గించడం, ఎగుమతులను వేగవంతం చేయడం, అంతర్జాతీయ లాజిస్టిక్స్ వ్యవస్థతో అనుసంధానం కల్పించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం డ్రై పోర్టుల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా కస్టమ్స్ (సీబీఐసీ) ఆధ్వర్యంలోని అంతర్-మంత్రిత్వ కమిటీ ఇప్పటికే ఎనిమిది కొత్త డ్రై పోర్టుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిందని, మరో తొమ్మిది ప్రతిపాదనలు పరిశీలన దశలో ఉన్నాయని వెల్లడించారు. అందులో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీ, తెలంగాణలోని చిట్యాల ప్రతిపాదనలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.డ్రై పోర్టుల ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కొత్త మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రాలను గ్రీన్, బ్లూ, రెడ్ జోన్‌లుగా విభజించినట్లు మంత్రి వివరించారు. లాజిస్టిక్స్ విస్తరణకు అవకాశాలు ఎక్కువగా ఉన్న తెలంగాణను గ్రీన్ జోన్లో చేర్చి, డ్రై పోర్టు ఏర్పాటు కోసం అవసరమైన కనీస భూవిస్తీర్ణాన్ని ఏడు హెక్టార్ల నుంచి మూడు హెక్టార్లకు తగ్గించడం ద్వారా పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌ను బ్లూ జోన్లో ఉంచి, పారిశ్రామిక డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో కొత్త డ్రై పోర్టులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. డ్రై పోర్టుల ఆర్థిక సాధ్యతను దృష్టిలో ఉంచుకుని ఒకదానికొకటి 100 కిలోమీటర్ల పరిధిలో కొత్త గ్రీన్‌ఫీల్డ్ డ్రై పోర్టులకు అనుమతి ఇవ్వబోమని, అలాగే సముద్ర ఓడరేవుకు 200 కిలోమీటర్లకు మించిన దూరంలో ఉన్న ప్రాంతాల్లో రైల్వే అనుసంధానంతో కూడిన ఐసీడీల ఏర్పాటుకు ప్రాధాన్యం కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పరిణామంతో ముఖ్యంగా శ్రీసిటీ పారిశ్రామిక ప్రాంతంలో పనిచేస్తున్న దేశీయ, అంతర్జాతీయ పరిశ్రమలకు భారీ ఊరట లభించే అవకాశముంది. దిగుమతి, ఎగుమతి సరుకుల రవాణా వ్యయం తగ్గడంతో పాటు సరుకు రవాణా వేగవంతం కావడం, ఎగుమతుల పోటీతత్వం పెరగడం, కొత్త పెట్టుబడులు ఆకర్షించడానికి కూడా ఇది దోహదపడుతుందని పారిశ్రామిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి తెలుగు రాష్ట్రాల పారిశ్రామిక అవసరాలను పార్లమెంట్ వేదికగా కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) చొరవను పారిశ్రామిక, వ్యాపార వర్గాలు స్వాగతిస్తున్నాయి. కేంద్ర పరిశీలనలో ఉన్న శ్రీసిటీ డ్రై పోర్టు ప్రతిపాదనకు తుది ఆమోదం లభిస్తే, ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్ రంగంలో మరో కీలక మైలురాయిగా నిలవనుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

# తుంగతుర్తి ప్రజలు నన్ను క్షమించాలి

- నా మాటమీద మీరంతా సామేల్‌ను గెలిపించారు
- సామేల్‌ను తానెప్పుడూ అగౌరవపర్చలేదు
- మీడియాతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



భువనగిరి,జులై 24 : తనకు ఎవరితోనూ వ్యక్తిగత విభేదాలు లేవని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం భువనగిరిలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. తుంగతుర్తి కాంగ్రెస్ నేతలకు తాను క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. భువనగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యేగా సామేల్‌ను గౌరవిస్తాం.. ఆయన మాటలకు స్పందించ వద్దంటూ కార్యకర్తలకు సూచించారు. తప్పుడు వ్యక్తిని బరిలోకి దింపి గెలిపించానని ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. ఆయారాం గయారాంలకు తాను భయపడనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన వాళ్లను గౌరవిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పార్టీ మారింది తాను ఒక్కడినే అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే మందుల సామేల్‌పై తానెప్పుడు వ్యక్తిగతంగా మాట్లాడలేదన్నారు. రాష్ట్రంలో తాను అడిగింది రెండు సీట్లలో తుంగతుర్తి ఒకటిని చెప్పారు. మందుల సామేల్‌కు టికెట్ ఇప్పించి.. ఆయన గెలుపునకు సహకరించానని చెప్పారు. తన అభిమానుల మద్దతుతో గెలిచి.. నేడు తనపై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో నిజమైన కార్యకర్తలను కాపాడుకోవడమే తన లక్ష్యమని తెలిపారు. వారి న్యాయం చేసేందుకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. తనని నమ్మి సామేల్‌ను గెలిపించినందుకు తుంగతుర్తి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తనని క్షమించాలని కోరారు. సామేల్ ఎలాంటి విమర్శలు చేసినా కోమటిరెడ్డి బ్రదర్స్ అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు సహనంతో ఉండాలి. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారిని గౌరవిస్తాం. అదే సమయంలో పాత కార్యకర్తలను విస్మరించిన వారిని ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకునేది లేదు. నిజమైన కార్యకర్తలను కాపాడుకునేందుకు ఎలాంటి త్యాగానికైనా సిద్ధమేనని రాజగోపాల్‌రెడ్డి కోరారు.

# పేపర్ లీక్ కేసులపై కఠిన నిర్ణయం

- దోషులకు పదేళ్ల జైలు..పదికోట్ల జరిమానా
- చట్టంలో మార్పులకు కేంద్ర కేబినేట్ నిర్ణయం
- అధికారికంగా వెల్లడించని ప్రభుత్వం




న్యూఢిల్లీ,జులై 24 : పేపర్ లీకులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన చట్టాన్ని సవరించేందుకు ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించినట్లు సంబంధిత వర్గాల సమాచారం. ముఖ్యంగా ప్రశ్నపత్రాల లీక్‌ల ఘటనలో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ముసాయిదా బిల్లును రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ బిల్లును క్యాబినెట్ ఆమోదించింది. అయితే, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 2024 నాటి ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్టానికి కేంద్రం కీలక సవరణలు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చట్టం కింద ప్రశ్నపత్రాల లీకేజీకి పాల్పడిన వ్యక్తిగత కేసుల్లో దోషులకు 3-5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానాను విధిస్తున్నారు. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5-10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది. ఈ శిక్షలు, జరిమానాలను భారీగా పెంచుతూ చట్టాన్ని సవరిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలపై శుక్రవారం జరిగిన క్యాబినెట్ భేటీలో చర్చలు జరిపారు. అనంతరం ఈ ముసాయిదా బిల్లును క్యాబినెట్ ఆమోదించింది. ఇక, పేపర్ లీకులపై విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని మోదీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఢిల్లీ న్యాయస్థానంలో తొలి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటవ్వగా.. మరో నాలుగింటిని త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. ఈ న్యాయస్థానాల పరిధిలో.. లీకులకు సంబంధించిన కేసుల విచారణను మూడు నెలల్లో పూర్తిచేసి దోషులకు శిక్ష విధించేలా బిల్లులో ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. వచ్చే వారం ఈ బిల్లును లోక్‌సభ ముందుకు తీసుకొచ్చే అవకాశం ఉంది. నీట్ పేపర్ లీక్‌ను వ్యతిరేకిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళన ఉద్ధృతమైన నేపథ్యంలో కేంద్రం ఈ చర్యలకు ఉపక్రమించింది. లీకేజీ ఘటనలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని స్వయంగా ప్రధాని మోదీ గురువారం అర్ధరాత్రి ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ఈ బిల్లును వీలైనంత త్వరగా ఆమోదించేందుకు ప్రయత్నిస్తామని ప్రధాని తెలిపారు.

# 20 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు

## విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్లుగా ఏర్పాట్లు

## క్షేత్రస్థాయి పర్యటనలతో సమీక్షిస్తున్నాం

## భద్రాద్రి జిల్లా పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి

భద్రాద్రి కొత్తగూడెం,జూలై24 : సింగరేణి బొగ్గు బ్లాకులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళితే సంస్థ ఉనికికే తీవ్ర ప్రమాదమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. భద్రాద్రి జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ, గతంలో వేలంలో పాల్గొనకపోవడం వల్లే రెండు బొగ్గు బ్లాకులు ప్రైవేటు పరం అయ్యాయని, తమ ప్రభుత్వం వచ్చాక ఈ పరిస్థితిని మార్చి సింగరేణిని వేలం పాటల్లో పాల్గొనేలా అనుమతులు ఇచ్చామని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా రాబోయే 20 సంవత్సరాలకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందులో భాగంగానే ఈ క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేరుకుపోయిన బకాయిలను తాము అధికారంలోకి వచ్చాక సమన్వయంతో సరిచేస్తున్నామని స్పష్టం చేశారు. పదేళ్ల క్రితం బిఆర్ఎస్, బిజెపిలు అధికారంలో ఉన్నప్పుడు నోరు మెదపకుండా, తాడిచెర్ల బ్లాక్‌ను అడ్డుపెట్టుకుని ఇప్పుడు సింగరేణిపై నకిలీ ప్రేమ ఒలకబోస్తున్నారని, ఈ విషయాన్ని కార్మికులు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్‌కు తగ్గట్టుగా సరైన ప్రణాళికలు రూపొందించకపోవడం వల్లే నేడు తీవ్ర బొగ్గు కొరతను ఎదుర్కోవాల్సి వస్తోందని భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఓపెన్ కాస్ట్ బొగ్గు గనిని భట్టితదితరులు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది.

# సోషల్ మీడియాలో చురుకుగా ఉండాలి

## యువతను ఫాలో కావడం అవసరమే

## కేబినేట్ భేటీలో మంత్రులకు మోడీ సూచన

న్యూఢిల్లీ,జులై 24 : యువతకు మరింతగా చేరువయ్యేందుకు కేంద్ర మంత్రులు ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో యాక్టివ్‌గా ఉండాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం కేబినెట్ సమావేశం సందర్భంగా మంత్రులకు ఈ మేరకు సూచించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఎంత మంది యాక్టివ్‌గా ఉంటున్నారని ప్రధాని మోదీ మంత్రులను ప్రశ్నించారు. ప్రస్తుతం దేశంలో యువత ఎక్కువ సమయం సోషల్ మీడియాలోనే ఉంటున్నట్లు చెప్పారు. కాబట్టి ప్రభుత్వం సోషల్ మీడియా వేదికల్లో యువతకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించాలని సూచించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో పోస్టు చేసినంత మాత్రాన సరిపోదని ప్రధాని మంత్రులకు చెప్పినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. సోషల్ మీడియాలో నేరుగా యువతతో టచ్‌లో ఉండాలని ప్రధాని సూచించారు. యువతకు మరింత దగ్గర చేసే రీల్స్ వంటి క్రియేటివ్ కంటెంట్‌ను పోస్టు చేస్తూ ఉండాలని కూడా ప్రధాని సూచించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. పేపర్ లీక్ నిందితులకు కఠిన శిక్షలు విధించే ముసాయిదా చట్టంపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ ఈ సూచనలు చేసినట్టు తెలుస్తోంది. ఈ బిల్లుకు కేంద్రం ఆమోదం లభించినట్టు కూడా తెలుస్తోంది.

# టూ వీలర్‌ను ఢీకొన్న లారీ

## యువకుడు అక్కడిక్కడే మృతి

మహబూబాబాద్,జులై 24 : గూడూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. నర్సంపేట నుంచి మహబూబాబాద్ వైపు ఎర్రమట్టి లోడుతో వెళ్తున్న లారీ గూడూరు మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గూడూరు గ్రామ శివారులోని శివాలయం ఎస్సీ కాలనీకి చెందిన కే. విష్ణు అక్కడికక్కడే మృతిచెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు.మృతుడు విష్ణు గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్‌లో సెక్యూరిటీ గార్డుగాపనిచేస్తున్నాడు.రెండు రోజుల క్రితమే స్వగ్రామానికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.గూడూరుపోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పంచనామా నిర్వహించి, ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ పథకానికి కార్పోరేట్ చేయూత

## అరబిందో ఫార్మా, దివీస్ భారీగా విరాళాలు అందచేత

హైదరాబాద్,జులై 24 : ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న బ్రేక్‌ఫాస్ట్ పథకానికి కార్పొరేట్ సంస్థలు భారీగా చేయూతనందించాయి. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా అరబిందో ఫార్మా రూ.10 కోట్లు, దివీస్ లేబొరేటరీస్ రూ.12.18 కోట్లు విరాళంగా అందించాయి. దీంతో మొత్తం రూ.22.18 కోట్ల నిధులు బ్రేక్‌ఫాస్ట్ స్కీం అమలుకు అందాయి. హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం కూడా అందించనున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు అందించిన అరబిందో ఫార్మా, దివీస్ లేబొరేటరీస్ సంస్థలను అభినందించారు. అదే సమయంలో సెంట్రలైజ్డ్ కిచెన్ల కోసం అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులను రైతుల నుంచే నేరుగా కొనుగోలు చేసే విధానంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. రైతులను సేంద్రియ సాగు వైపు ప్రోత్సహించడం, నాణ్యమైన విత్తనాలతో పంట మార్పిడిని ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని కూడా బలోపేతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఒక్కో కుటుంబానికి పండ్ల మొక్కలు పంపిణీ

హైదరాబాద్,జులై 24 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'వన మహోత్సవం-2026' కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలోని అర్బన్ ఫారెస్ట్రీ విభాగం ప్రజల భాగస్వామ్యంతో నగర హరితాభివృద్ధిని ప్రోత్సహించే కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం 4.00 గంటలకు తార్నాకలోని మర్రి లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ లో తారక సేవా సమాఖ్య (ఎన్‌జీఓ) సహకారంతో ప్రతి కుటుంబానికి ఐదు ఉచిత పండ్ల, ఔషధ, అలంకరణ మొక్కలు పంపిణీ చేయనున్నట్లు ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం ద్వారా నగరంలో పచ్చదనాన్ని పెంపొందించడం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడం, భూగర్భ జలాల పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణతో పాటు ప్రతి ఇంటిలో ఆరోగ్యకరమైన ఇంటి తోటల ఏర్పాటును ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఉచిత మొక్కలను పొందడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని హెచ్‌ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ విభాగం ఆ ప్రకటనలో తెలిపారు.

# డిజిటల్ మార్కెటింగ్ సేవలు



- డిజిటల్ అడ్వర్‌టైజింగ్ హబ్‌లుగా మీ సేవ కేంద్రాలు
- చిన్న వ్యాపారాలకు అందుబాటులోకి

హైదరాబాద్,జులై 24 : తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ మీ సేవ ఆధ్వర్యంలో, అంతర్జాతీయంగా పేరొందిన మెటా సంస్థ సహకారంతో రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాలను డిజిటల్ అడ్వర్టైజింగ్ హబ్‌లుగా తీర్చిదిద్దే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలకు తక్కువ వ్యయంతో డిజిటల్ ప్రకటనల సేవలు అందుబాటులోకి రానున్నాయి. కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో క్యూర్ ప్రాంతానికి చెందిన 150 మందికి పైగా మీ సేవా విలేజ్ లెవల్ ఎంటర్‌ప్రెన్యూర్స్ పాల్గొన్నారు. మెటా ప్లాట్‌ఫారమ్‌లలో ప్రకటనలను రూపొందించడం, వాట్సప్ బిజినెస్ ఎకౌంట్ ను క్రియేట్ చేయటం, తమ ఉత్పత్తులను ఆ ఎకౌంట్ ద్వారా ప్రచారం చేయడం, వినియోగదారులను గుర్తించడం, డిజిటల్ ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం వంటి అంశాలపై వారికి శిక్షణ అందించారు. కార్యక్రమం ద్వారా కిరాణా షాప్స్, పండ్ల వ్యాపారులు, స్వీట్ షాపులు, రెస్టారెంట్లు, మెడికల్ షాపులు, ఆసుపత్రులు, పాఠశాలలు, సెలూన్లు, మెకానిక్‌లు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు, పెద్ద సంస్థలు తదితర అన్ని రకాల వ్యాపారాలు తమ సమీపంలోని మీ సేవా కేంద్రాన్ని సంప్రదించి మెటా ప్లాట్‌ఫారమ్‌లలో ప్రొఫెషనల్ డిజిటల్ ప్రకటనలను రూపొందించి ప్రచారం చేసుకునే అవకాశం పొందుతాయి. మీ సేవా నిర్వాహకులు ప్రకటనల రూపకల్పన, ప్రచార కంటెంట్ తయారీ, సరైన వినియోగదారుల ఎంపిక, ప్రకటనల ప్రచురణ తదితర అంశాల్లో పూర్తి సహాయాన్ని అందిస్తారు. దీంతో వ్యాపార సంస్థలు తమ ఉత్పత్తులు, సేవలకు మరింత ప్రచారం కల్పించుకొని, ఎక్కువ మంది వినియోగదారులను చేరటం ద్వారా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ సందర్భంగా మీ సేవ కమిషనర్ టి. రవి కిరణ్ మాట్లాడుతూ.. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం సాంకేతికత ద్వారా పారిశ్రామికవేత్తలు, చిన్న వ్యాపారుల అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. మెటా సంస్థకు ఉన్న ప్రపంచ స్థాయి డిజిటల్ అడ్వర్టైజింగ్ నైపుణ్యాన్ని, రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్న మీ సేవా కేంద్రాల నెట్‌వర్క్ తో అనుసంధానం చేయడం ద్వారా ఇప్పటివరకు డిజిటల్ మార్కెటింగ్‌కు దూరంగా ఉన్న చిన్న, గ్రామీణ వ్యాపారాలకు కూడా నాణ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వినూత్న భాగస్వామ్యంతో మీ సేవా కేంద్రాలు ఇకపై కేవలం పౌర సేవలకే పరిమితం కాకుండా డిజిటల్ అడ్వర్టైజింగ్ హబ్‌లుగా రూపాంతరం చెంది, చిన్న, మధ్య తరహా వ్యాపారాల అభివృద్ధికి తోడ్పడటంతో పాటు మీ సేవ కేంద్రాలను నడిపేవారికి కూడా అదనపు ఉపాధి, ఆదాయ అవకాశాలను కల్పిస్తూ తెలంగాణ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడనున్నాయి.

# మా జోలికి వస్తే రాజకీయ సమాధి తప్పదు

## మందల సామేలు హెచ్చరిక

సూర్యాపేట,జూలై24 : జిల్లా కాంగ్రెస్ రాజకీయంలో తీవ్ర సంచలనం చోటుచేసుకుంది. తుంగతుర్తి కాంగ్రెస్ శాసనసభ్యుడు మందుల సామేల్ సొంత పార్టీకి చెందిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయంలో కోమటిరెడ్డి సోదరుల వైఖరిని తప్పుబడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. మా జోలికొస్తే మీ రాజకీయ సమాధికి మేమే డప్పులు కొడతాం, మా దండోరా మోగుతుంది. అహంకార పూరితమైన రాజకీయాన్ని చావుదెబ్బ తీస్తాం' అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నల్లగొండ జిల్లా ఎవరి రాజ్యమూ కాదని, ఇది శ్రమజీవుల జిల్లా అని స్పష్టం చేస్తూ, తనతో పాటు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజల అభిమానంతోనే గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టామని ధీమా వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో తనకు సమాచారం లేకుండా పర్యటించడంపై ఎమ్మెల్యే మందుల సామేల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తుంగతుర్తికి ఒక ఎమ్మెల్యే ఉన్నాడనే విషయం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి తెలియడం లేదు. స్థానిక శాసనసభ్యుడినైన నాకు తెలియకుండా నా నియోజకవర్గానికి ఎలా వస్తారు? కనీస ప్రోటోకాల్ పాటించరా?' అని ప్రశ్నించారు. కోమటిరెడ్డికి ఎస్సీ నియోజకవర్గాలంటే చిన్నచూపని, మాదిగలపై వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు. మాదిగలు ఎవరికీ బానిసలు కాదని స్పష్టం చేసిన ఆయన, ఇదే తరహా పద్ధతి కొనసాగితే ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ గౌరవానికి భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని, అంతకు అంత ప్రతికారం తీర్చుకుంటామని సామేల్ హెచ్చరించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిపై కూడా మందుల సామేల్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. గతంలో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలోకి ఎందుకు వెళ్లారో రాజగోపాల్ రెడ్డి ముందుగా సమాధానం చెప్పాలని నిలదీశారు. మునుగోడు నియోజకవర్గంలో రాజగోపాల్ రెడ్డి తీరుపై తమకు పూర్తి రిపోర్టు వచ్చిందని వ్యాఖ్యానించారు. నాయకులు తమ నియోజకవర్గాలపై దృష్టి సారిస్తే మంచిదని, ఎస్సీ స్థానాలైన తమ సీట్లపై ఇతరుల పెత్తనం ఏంటని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలం వర్ధమానుకోట గ్రామం 5 లక్షల రూపాయలతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంతో పాటు 12 లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సామ్యూల్ పాల్గొన్నారు. 6 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఆరోగ్య స్వస్థత కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా వచ్చి ప్రారంభోత్సవ కార్యక్రమం పాల్గొన్నారు.

Printed , published & woned by P. Badesab and printed at sri shanthi publication H.No.2-3-645/6/C/9, Prem Nagar,Amberpet, Hyderabad- 500013
Editor P. Badesab RNI No TEL TEL /2022/84184,CELL 9160607662.